క్లుప్తంగా

పద్మశాలి సంఘీయుల అభివృద్ధే లక్ష్యం



మాట్లాడుతున్న బాలాజీ

నెల్లూరు(బారకాసు): పద్మశాలి సంఘీయుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని సంఘ జిల్లా అధ్యక్షుడు బుధవరపు బాలాజీ పేర్కొన్నారు. నగరంలోని మనం హాస్పిటల్ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని పద్మశాలి కుటుంబాల సభ్యత్వ నమోదు విషయమై చర్చించామని వివరించారు. మండలాల వారీగా ఇన్‌చార్జీలను నియమించి బాధ్యతలను అప్పగించామని తెలిపారు. మరో సమావేశంలో మరికొంత మందికి అవకాశాన్ని కల్పించనున్నామని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్సీ బూదాటి రాధయ్య, డాక్టర్ మారం సుధాకర్, జొన్నాదుల వేణుగోపాలయ్య, శ్రీనివాసులు, మురళి, వెంకటరమణయ్య తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి



ఏపీఈజేయూ జిల్లా నూతన కమిటీ

నెల్లూరు(బృందావనం): జిల్లాలోని జర్నలిస్టుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని జిల్లా సమాచార, పౌరసంబంధాల అధికారి సదారావు పేర్కొన్నారు. నగరంలో టౌన్‌హాల్ ప్రాంగణంలో గల ఏసీ హాల్లో ఏపీఈజేయూ జిల్లా మహాసభను సంస్థ జిల్లా అధ్యక్షుడు ఉడతా రామకృష్ణ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఈజేయూ నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గట్టుపల్లి శివకుమార్, ప్రధాన కార్యదర్శిగా వెలశిరి కుమార్, కోశాధికారిగా మాటేటి రత్నప్రసాద్, గౌరవాధ్యక్షుడిగా వేల్పుల శేషాచలపతి, సలహాదారుడిగా ప్రతాప్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా వరప్రసాద్, సరళ, సరస్వతి, ఉదయ్‌కుమార్‌రెడ్డి, రిజ్వాన్, వెంకటేశ్వర్లు తదితరులను ఎన్నుకున్నారు. ఏపీఈజేయూ రాష్ట్ర కన్వీనర్ మేకపాటి మాల్యాద్రినాయుడు, వివిధ యూనియన్లకు చెందిన ప్రతాప్‌రెడ్డి, బాలకృష్ణ, నరేష్‌కుమార్, శేఖర్‌బాబు, శ్రీనివాసులు, శ్రీహరి, మునీంద్ర, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదంలో ఒంగోలు పీటీసీ ఏఓ మృతి

నెల్లూరు సిటీ: రోడ్డు ప్రమాదంలో ఒంగోలు పీటీసీ ఏఓ లక్ష్మీగీత మృతి చెందిన ఘటన నగరంలోని ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి దేవస్థాన సమీపంలో మంగళవారం చోటుచేసుకుంది. రూరల్ పోలీసుల వివరాల మేరకు.. దేవస్థాన సమీపంలోని శ్రీవాస్ విల్లాస్‌లో ఆమె నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో ద్విచక్ర వాహనంపై జొన్నవాడ వైపు బయల్దేరారు. ఈ తరుణంలో వాహనం అదుపుతప్పి కిందపడి ఆమె అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సంతాపం

నెల్లూరు(క్రైమ్): ఒంగోలు పీటీసీ ఏఓ లక్ష్మీగీత మృతి చెందడంపై ఏపీ పోలీస్ అధికారుల సంఘ జిల్లా అధ్యక్షుడు మద్దిపాటి ప్రసాదరావు, మాజీ జిల్లా అధ్యక్షుడు శ్రీహరి ఒక ప్రకటనలో సంతాపం తెలియజేశారు.

పౌష్టికాహారంతో రక్తహీనతకు చెక్

మనుబోలు : మంచి పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకోవడం ద్వారా బాలింతలు, గర్భిణుల్లో వచ్చే రక్తహీనతకు చెక్ పెట్టవచ్చని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమణమ్మ అన్నారు. పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా మనుబోలు గిరిజన కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార ఆవశ్యకత, పరిసరాల పరిశుభ్రతపై గర్భిణులు, బాలింతలకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గుడ్లు, పాలు, ఆకు కూరలు, తాజా కూరగాయలు, పండ్లు రోజువారీ ఆహారంలో ఉండేలా చూసుకోవాలన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు సుగుణమ్మ, ఏఎన్‌ఎం రాజేశ్వరి, ఉపాధ్యాయుడు అనంతయ్య, ఆశా వర్కర్ ప్రశాంతి పాల్గొన్నారు.

సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : విద్యార్థులు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఎంఈఓలు దిలీప్‌కుమార్, పీవీ రత్నం అన్నారు. పట్టణంలోని బెజవాడ బుజ్జమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో మినీ సైన్స్‌ల్యాబ్‌ను మంగళవారం ఎంఈఓలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమర్థనం ట్రస్ట్ సహకారంతో పాఠశాలలో ల్యాబ్‌ను ప్రారంభించామన్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పరిశోధనలు చేయడానికి అనువుగా ల్యాబ్‌లో అన్ని సౌకర్యాలు కల్పించామని పేర్కొన్నారు. అనంతరం హెర్బాలైఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు జ్యూట్ సంచులు అందజేశారు. సమర్థనం, హెర్బాలైఫ్ సభ్యులను ఎంఈఓలతో కలిసి ఉపాధ్యాయులు సత్కరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సుజాత పాల్గొన్నారు.

ఆచరణకు నోచుకోని ఆశయం

- తడి.. పొడి చెత్త తరలింపులో ఆదేశాలు బేఖాతర్
- అవగాహన కల్పించినా ప్రయోజనం శూన్యం
- కొరవడిన అధికారుల పర్యవేక్షణ



మినీ వాహనంలో చెత్తను వేస్తున్న కార్మికుడు

నెల్లూరు(బారకాసు): తడి.. పొడి చెత్తను వేరు చేసి తరలించాలనే నగరపాలక సంస్థ ఆశయం ఆచరణకు నోచుకోవడం లేదు. ఇళ్ల నుంచి చెత్తను వేరు చేసి తరలించాలనే లక్ష్యంతో లక్షలాది నిధులను వెచ్చించి ప్రచారం, అవగాహన కార్యక్రమాలను కార్పొరేషన్ ఆధ్వర్యంలో గతంలో నిర్వహించారు. అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితులు ఏ మాత్రం మారడం లేదు. తడి.. పొడి చెత్తను వేరుగా తరలించాలనే అధికారుల ఆదేశాలను ఎవరూ పట్టించుకోవడంలేదు.

300 మెట్రిక్ టన్నుల చెత్త సేకరణ

నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో 54 డివిజన్లు ఉన్నాయి. ఆయా డివిజన్లకు సంబంధించి నిత్యం 300 మెట్రిక్ టన్నుల చెత్తాచెదారాలను సేకరిస్తున్నారు. వీటిని తడి.. పొడి చెత్తగా వేరు చేసి సేకరించేలా స్వచ్ఛ ఆటో కార్మికులకు కార్పొరేషన్ అధికారులు అవగాహన కల్పించారు. అయినా వీటిని కలిపి ఆటో, ట్రాలీల్లో అల్లీపురం రోడ్డులోని డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు.

లక్ష్యానికి తూట్లు..

నగరపాలక సంస్థ పరిధిలో చెత్తను తరలించే మినీ వాహనాలు 146 ఉన్నాయి. వీటి ద్వారా చెత్తను అల్లీపురం రోడ్డులోని డంపింగ్ యార్డు.. అక్కడి నుంచి దొంతాలిలోని పెద్ద డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు. ఇందులో ప్రస్తుతం 25కుపైగా మినీ వాహనాలు మరమ్మతులకు గురై మూలనపడ్డాయి. మిగిలిన వాహనాలతో పాటు మరమ్మతులకు గురైన వాటి స్థానంలో ట్రాక్టర్లను అద్దెకు తీసుకొచ్చి ఏర్పాటు చేశారు. వీటి ద్వారా చెత్తను తరలిస్తున్నారు. వాస్తవానికి ఇళ్ల నుంచి వచ్చే తడి చెత్తను ఉపయోగించి విద్యుదుత్పత్తి, సేంద్రియ ఎరువును తయారు చేసేందుకు గానూ ప్లాంట్ల ఏర్పాటుకు అధికారులు ప్రణాళికలు రూపొందించారు. అయితే ఆ దిశగా అడుగులు పడిన దాఖలాల్లేవు.

ప్లాస్టిక్, ఇతర వస్తువుల విక్రయంపైనే దృష్టి

చెత్త సేకరణలో వచ్చే ప్లాస్టిక్, ఇతర వస్తువులను వేరు చేసి సమీపంలోని పాత ఇనుము సామాన్ల దుకాణాల్లో విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. తడి.. పొడి చెత్తను వేరు చేసి తరలించకుండా అదనపు ఆదాయంపైనే దృష్టి సారిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. స్వచ్ఛ ఆటోవాలాలను సంబంధిత అధికారులు నియంత్రించి సక్రమంగా విధులు నిర్వర్తించేలా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

కొన్ని రోజుల పాటు సజావుగా..

తడి.. పొడి చెత్తను వేరు చేసి తరలించాలని మినీ వాహనాల కార్మికులకు నగరపాలక సంస్థ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. మొదట్లో అధికారులు చొరవ చూపడంతో ఆటో, ట్రాలీలను రెండు సమభాగాలుగా విభజించి తడి.. పొడి చెత్తను వేరు చేసి కార్మికులు తరలించారు. కొద్ది రోజుల పాటు సజావుగా సాగినా, ఆపై పర్యవేక్షణ కొరవడటంతో ప్రక్రియకు బ్రేక్ పడింది. మరోవైపు తడి.. పొడి చెత్తను వేరుగా అందజేయాలనే ఉద్దేశంతో ఇళ్లకు అందజేసిన చెత్త కుండీలను వ్యక్తిగత అవసరాలకు వినియోగించుకుంటున్నారు.

వరద బాధితులకు చేయూత



కలెక్టర్‌కు చెక్కును అందజేస్తున్న ప్రతినిధులు



సరుకులను అందజేస్తున్న జెనెక్స్ యాజమాన్యం

నెల్లూరు(దర్గామిట్ట): విజయవాడ వరద బాధితుల సహాయార్థం సీఎం సహాయనిధికి రూ.52,116ను నెల్లూరు బుక్స్ అసోసియేషన్ సభ్యులు ప్రకటించారు. దీనికి సంబంధించిన చెక్కును కలెక్టర్ ఆనంద్‌కు మంగళవారం అందజేశారు. రామచంద్రరావు, రాఘవ, జనార్దన్, కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరుప (టౌన్): విజయవాడ వరద బాధితులకు జెనెక్స్ విజన్ కళాశాల యాజమాన్య ఆధ్వర్యంలో చేయూతనందించారు. ఈ క్రమంలో బియ్యం, దుస్తులు, నిత్యావసర సరుకులు తదితరాలను వీఎస్‌యూ ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్‌కు అందజేశారు. వీసీ విజయభాస్కర్‌రావు, కళాశాల చైర్మన్ వెంగళరెడ్డి, డైరెక్టర్ కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(బృందావనం): ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు బాధితులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకురావాలని ఆర్డీఓ మలోల పేర్కొన్నారు. విజయవాడ వరద బాధితుల సహాయార్థం పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తరలించే నిత్యావసర సరుకుల వాహనాన్ని రైల్వేఫీడర్స్ రోడ్డులోని లోన్ స్టార్ చర్చి వద్ద ఆయన ప్రారంభించారు. అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు గడ్డం హనోక్, జాతీయ సమన్వయకర్త జయప్రకాష్, రాష్ట్ర అధ్యక్షుడు బెన్హర్‌బాబు, జిల్లా అధ్యక్షుడు రమేష్, ఉపాధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి జాషువా, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి సునీల్ గవాస్కర్, లోన్‌స్టార్ చర్చి సంఘ సభ్యులు హరీష్, శ్రీను, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



వాహనాన్ని ప్రారంభిస్తున్న ఆర్డీఓ

కోటమిట్టలో రక్తదాన శిబిరం

నెల్లూరు(బారకాసు): ప్రధాని నరేంద్రమోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని నగరంలోని కోటమిట్టలో గల మహాలక్ష్మమ్మ ఆలయం వద్ద రక్తదాన శిబిరాన్ని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్‌సింగ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. తొలుత విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేశారు. నేతలు పెంచలయ్య, ఖాదర్, సుమన్, మురళి, శీను, సెల్వం, సుబ్బు, రాము, విశ్వనాథం, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

➡ ప్రధాని జన్మదినాన్ని పురస్కరించుకొని నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో 200 మంది నిరుపేద రోగులకు అల్పాహారాన్ని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి ఆధ్వర్యంలో అందజేశారు.



శంకరమఠంలో చండీహోమం

నెల్లూరు(బృందావనం): భాద్రపద మాస పౌర్ణమిని పురస్కరించుకొని మూలాపేటలోని శంకరమఠంలో చండీహోమాన్ని భక్తిశ్రద్ధలతో మంగళవారం నిర్వహించారు. మఠం ప్రాంగణంలో కొలువైన కామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామిని భక్తులు దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఉభయకర్తలుగా సర్వరాజు శ్యామ్‌సుందర్‌రావు దంపతులు వ్యవహరించారు. మఠం నిర్వాహకులు కొర్రపాటి నందకిషోర్, ఉషాకుమారి దంపతులు పర్యవేక్షించారు.



కుట్టు మెషీన్ల పంపిణీ

నెల్లూరు(అర్బన్): పలువురు పేద మహిళలకు కుట్టులో శిక్షణ ఇచ్చి మెషీన్లను ప్యూర్ స్మైల్స్ సేవా సంస్థ అధ్యక్షురాలు పర్వీన్ ఆధ్వర్యంలో మంగళవారం అందజేశారు. టిఫిన్ సెంటర్ ఏర్పాటుకు గానూ పేద మహిళకు గ్రైండర్, స్టౌను అందించారు. ఇంజినీరింగ్ చేస్తున్న విద్యార్థికి ల్యాప్‌టాప్‌ను అందజేశారు. పుత్తా ఎస్టేట్స్‌లోని సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ అధ్యక్షురాలు పర్వీన్, బీజేపీ మోర్చా మహిళాధ్యక్షురాలు రాజేశ్వరి, విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.



వృద్ధాశ్రమంలో దుస్తుల పంపిణీ

నెల్లూరు(అర్బన్): బుజబుజనెల్లూరులోని ఆస్థాన చిష్టియా మహిళా మండలి వృద్ధాశ్రమంలో దుస్తులను మంగళవారం పంపిణీ చేశారు. నగరానికి చెందిన తన్నీరు శారద సంవత్సరీకాన్ని పురస్కరించుకొని కార్యక్రమాన్ని ఆమె అల్లుడు మంచికంటి వెంకటనారాయణ, కూతురు హేమమాలిని ఆధ్వర్యంలో జరిపారు. పీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు శాఖవరపు వేణుగోపాల్, పవన్‌కుమార్, కల్యాణ్‌కుమార్, సుబ్బారావు, ప్రసూన, చేతన కృష్ణ, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రసూల్, ఆశ్రమ నిర్వాహకుడు సాదిక్ తదితరులు పాల్గొన్నారు.



మర్యాదపూర్వకంగా..

నెల్లూరు(దర్గామిట్ట): కలెక్టర్ ఆనంద్‌ను కలెక్టరేట్లోని ఆయన చాంబర్‌లో ఏపీయూడబ్ల్యూజే నేతలు మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా పూల మొక్కను అందజేశారు. జర్నలిస్టులకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. సంఘ జిల్లా అధ్యక్షుడు వల్లూరు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి చిలకా మస్తాన్‌రెడ్డి, వేలమూరు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

జేసీని కలిసిన సబ్ కలెక్టర్



నెల్లూరు(దర్గామిట్ట): జేసీ కార్తీక్‌ను కలెక్టరేట్లోని ఆయన చాంబర్‌లో కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీపూజ మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా పూలమొక్కను అందజేశారు.

పౌష్టికాహారం అందజేత



నెల్లూరు(బృందావనం): కొండాయపాళెం రోడ్డులోని అబైడింగ్ హోప్ ట్రస్ట్ కార్యాలయంలో 200 మంది బాలబాలికలకు పౌష్టికాహారాన్ని ట్రస్ట్ డైరెక్టర్ టైటస్ నిర్మల్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సార్డ్స్ ప్రాజెక్ట్ మేనేజర్ బినోమి, డేవిడ్ లివింగ్‌స్టన్, జయప్రకాష్, క్రాంతి, మహేష్, శశి, రమ, సురేఖ, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

రేపట్నుంచి క్రీడా పోటీలు



మాట్లాడుతున్న విజయన్

నెల్లూరు(వీఆర్సీసెంటర్): విద్యుత్ సంస్థల్లోని ఉద్యోగులకు ఇంటర్ సర్కిల్ బ్యాడ్మింటన్, టెన్నిస్ పోటీలను నగరంలో గురువారం నుంచి శనివారం వరకు నిర్వహించనున్నామని ఎస్పీడీసీఎల్ జిల్లా సర్కిల్ ఎస్‌ఈ విజయన్ తెలిపారు. నగరంలోని విద్యుత్ భవన్‌లో విలేకరుల సమావేశంలో మంగళవారం ఆయన మాట్లాడారు. నెల్లూరు క్లబ్‌లో నిర్వహించనున్న పోటీలను ఎస్పీడీసీఎల్ సీఎండీ సంతోషరావు ప్రారంభించనున్నారని వివరించారు. రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి 170 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొననున్నారని పేర్కొన్నారు. పోటీల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశామని వెల్లడించారు.

20న సండే మార్కెట్ వసంతోత్సవం

నెల్లూరు(వీఆర్సీసెంటర్): సండే మార్కెట్ 40వ వసంతోత్సవాన్ని నగరంలోని టౌన్‌హాల్లో శుక్రవారం నిర్వహించనున్నామని నిర్వాహకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సండే మార్కెట్ చరిత్రపై ఫొటో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేయనున్నామని, కార్యక్రమానికి తరలిరావాలని కోరారు.

విద్యార్థులు ఆరోగ్యవంతులుగా ఉండాలి



విద్యార్థులకు మాత్రలను అందజేస్తున్న అధికారులు

నెల్లూరు (టౌన్): విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉన్నప్పుడే పరిపూర్ణ విద్యావంతులుగా మారుతారని డీఈఓ రామారావు పేర్కొన్నారు. మద్రాస్ బస్టాండ్ సమీపంలోని సుంకు చెంగన్న స్కూల్లో జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆల్బెండాజోల్ మాత్రలను డీఎంహెచ్ఓ పెంచలయ్యతో కలిసి డీఈఓ పంపిణీ చేశారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలల్లోని విద్యార్థులకు 400 మిల్లీగ్రాముల మాత్రలను అందజేస్తామని వివరించారు. సమగ్ర శిక్ష ఏపీసీ ఉషారాణి, ఏఎంఓ సుధీర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు (టౌన్): కొండాయపాళెంలోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆల్బెండాజోల్ మాత్రలను పంపిణీ చేశారు. అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ ఐశ్వర్య రాజ్యలక్ష్మి, ప్రధానోపాధ్యాయుడు భాస్కర్‌రావు, మెడికల్ ఉద్యోగి వేణు, ఉపాధ్యాయులు కిరణ్, మరియమ్మ, విద్యా వలంటీర్ రాశి, ఆశ కార్యకర్త స్వాతి పాల్గొన్నారు.

➡ స్టోన్‌హౌస్‌పేటలోని కేపీసీ జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు సుల్తానా, వేణుగోపాల్, ఇన్‌చార్జి ప్రిన్సిపల్ సురేష్, ఎన్‌ఎస్‌ఎస్ పీఓ చెంచయ్య, రవికృష్ణ, బసిరెడ్డి పాల్గొన్నారు.



కొండాయపాళెంలోని మున్సిపల్ స్కూల్లో..



కేపీసీ కళాశాలలో..

ఘనంగా విశ్వకర్మ జయంతి



బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో..

నెల్లూరు(దర్గామిట్ట): నగరంలోని జెడ్పీ కార్యాలయంలో విశ్వకర్మ జయంతిని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, సీఈఓ కన్నమనాయుడు తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(బారకాసు): విశ్వకర్మ జయంతి.. ప్రధాని నరేంద్రమోదీ జన్మదినాన్ని నగరంలోని కొండాయపాళెం గేట్ వద్ద నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొగరాల సురేష్, నేతలు ఫణిరాజు, గిరికుమార్‌గౌడ్, రాజేంద్రప్రసాద్, రవి, ప్రసాద్, రవికుమార్, సతీష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(బృందావనం): మెక్లిన్స్ రోడ్డులోని విరాట్ నగర్‌లో గల వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానంలో విశ్వకర్మ జయంతి మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన ఎదుట పంచవృత్తుల పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్వామివారికి అభిషేకాలు, పూజలను నిర్వహించారు. నెల్లూరు పట్టణ విశ్వబ్రాహ్మణ సేవా సంఘ నిర్వాహకులు ఇందుకూరు రమేష్‌కుమార్ ఆచారి, అలిమెలి మణి, దండపాణి సురేష్, బాలకృష్ణ, కందుకూరు జనార్దన ఆచారి తదితరులు పాల్గొన్నారు.

➡ ములుమూడి బస్టాండ్ సెంటర్ సమీపంలోని హరిహరనాథస్వామి దేవస్థానంలో విశ్వకర్మ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. విశ్వకర్మ చిత్రపటానికి పూజలు చేశారు. విశ్వబ్రాహ్మణ సంఘ జిల్లా అధ్యక్షుడు గుమ్మడిపూడి కల్యాణ్ కుమార్, ఆర్కాట్ గణేష్ ఆచారి, లక్ష్మీప్రసాద్, రాజేష్, జయశంకర్, గోవిందరాజులు, జయచంద్ర, సురేష్, వెంకటేశ్వర్లు, ఆనందకుమార్ తదితరులు పాల్గొన్నారు.



పంచవృత్తుల పతాకావిష్కరణ



జెడ్పీ కార్యాలయంలో..

నెల్లూరు(అర్బన్): విరాట్ విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవ పూజా కార్యక్రమాన్ని సిరి మల్టీప్లెక్స్ సమీపంలోని విశ్వబ్రాహ్మణ సంఘ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ సంఘ జిల్లా అధ్యక్షుడు ఖాజన వెంకటశేషయ్య ఆచారి, కార్పొరేటర్లు వేలూరు మహేష్, జయలక్ష్మి, సంఘ జిల్లా గౌరవాధ్యక్షుడు బుడమగుంట జానకిరామయ్య, ప్రధాన కార్యదర్శి తల్లం సురేష్, ఏలూరు బాబు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అనంతపద్మనాభస్వామి వ్రతం

నెల్లూరు(బృందావనం): సంతపేటలోని వ్యాసరాజ మఠంలో అనంతపద్మనాభ స్వామి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో మంగళవారం నిర్వహించారు. సుప్రభాత సేవ, గణేశ్ పూజ, నవగ్రహ పూజ, పంచామృతాభిషేకం, అర్చనలు తదితరాలను ప్రధానార్చకుడు ప్రేమకృష్ణాచార్ ఆధ్వర్యంలో జరిపారు. భజనలను తడకపల్లి నాగమణి ఆధ్వర్యంలో పురంధరదాస భజనమండలి వారితో నిర్వహించారు. అనంతపద్మనాభస్వామి పల్లకిసేవను రాత్రి జరిపారు. కాగా పౌర్ణమిని పురస్కరించుకొని వ్యాసరాజ మఠం ప్రాంగణంలోని సత్యనారాయణస్వామి మందిరంలో సత్యనారాయణ వ్రతాన్ని బుధవారం నిర్వహించనున్నామని మఠం మేనేజర్ తడకపల్లి సుధారవీంద్రబాబు తెలిపారు. మఠం గౌరవాధ్యక్షుడు అరవపల్లి సుబ్బారావు, సుజాత దంపతులు, సింహపురి మధ్వసంఘ అధ్యక్షుడు దేవరసు ప్రవీణ్ పాల్గొన్నారు.



హుండీ కానుకల లెక్కింపు

నెల్లూరు(బృందావనం): నగరంలోని రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థాన హుండీ కానుకలను లెక్కించారు. ఈ ఏడాది మే 21 నుంచి మంగళవారం వరకు కానుకల రూపంలో భక్తులు రూ.36,02,154 మేర సమర్పించారని ఈఓ వెంకటసుబ్బయ్య తెలిపారు. అన్నదానం కోసం రూ.80,238, బంగారం 850 గ్రాములు, వెండి 855 గ్రాములు, విదేశీ కరెన్సీని అందించారని వివరించారు. నర్రవాడలోని వెంగమాంబ పేరంటాలు దేవస్థాన ఈఓ ఉషా, దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త రత్నం జయరామ్ తదితరులు పాల్గొన్నారు.



సీతారామ్ ఏచూరి సంతాప సభ

నెల్లూరు(అర్బన్): సీపీఎం నేత సీతారామ్ ఏచూరి సంతాప సభను నగరంలోని రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాల సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ రాజేశ్వరరావు, డాక్టర్లు రవీంద్ర, అజయ్‌కుమార్, రమణయ్య, రమేష్‌బాబు, దత్తాత్రేయులు, శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(వీఆర్సీసెంటర్): సీపీఎం నేత సీతారామ్ ఏచూరి సంతాప సభను నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో బుధవారం నిర్వహించనున్నామని పార్టీ జిల్లా కార్యదర్శి మూలం రమేష్ తెలిపారు. కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు.

